# గవర్నర్ ప్రసంగంలో దశ, దిశ లేదు: హరీష్

- గవర్నర్ ప్రసంగంలో దశ, దిశ లేదన్న హరీశ్ రావు
- చేయనివి చెప్పినట్లు, ఇవ్వనివి ఇచ్చినట్లు అబద్దాలు చెప్పారని మండిపాటు
- అబద్దాలను నమ్మించడానికి గవర్నర్‌ను వాడుకోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్య
- కనీసం 20రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశాం
- ప్రశ్న పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపాం

- **తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ సేవలో, చంద్రబాబు సేవలో నిమగ్నమయ్యారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు.**
- **అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు.**
- **ఈ ప్రసంగంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు**

**హైదారాబాద్ బ్యూరో రవీంద్ర , మార్చి 12 (డైలీ రిపోర్ట్):**



అసెంబ్లీలో గవర్నర్ చేసిన ప్రసంగం పై బీఆర్ఎస్ నేత హరీష్ రావు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ మేరకు ఓ ఆసక్తికర పోస్టు పెట్టారు. "గవర్నర్ ప్రసంగంలో దశ లేదు, దిశ లేదు. గతేడాది గవర్నర్ ప్రసంగానికి, ఈసారి గవర్నర్ ప్రసంగానికి తేడా ఏం లేదు. గవర్నర్లు మారారు తప్ప, ప్రసంగాలు మారలేదు. చేయనివి చేసినట్లు, ఇవ్వని ఇచ్చినట్లు అబద్దాలు, అవాస్తవాలతో కూడిన ప్రసంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ తో చెప్పించింది. ఏడాదిన్నర ప్రభుత్వ పాలనా వైఫల్యానికి గవర్నర్ ప్రసంగం నిదర్శనం. సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాల ప్రచారాన్ని నమ్మించేందుకు గవర్నర్ ని కూడా వాడుకోవడం సిగ్గుచేటు అన్నారు.వాస్తవానికి రేవంత్ రెడ్డి అత్యుత్తమ మార్గం ఢిల్లీ సేవలో, చంద్రబాబు సేవలో నిమగ్నం అయ్యాడని తెలంగాణ ప్రజలు భావిస్తున్నరు. లగచర్ల, న్యాల్కల్, అశోక్ నగర్లో రైతులను, నిరుద్యోగులను పోలీసులతో కొట్టించడం, ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఇదేనా మీరు చెప్పిన ట్రాన్స్ ఫార్మింగ్ లైవ్స్. ఇవ్వాళ కూడా ఇద్దరు జర్నలిస్టులను అరెస్టు చేసి ప్రజాపాలన పేరిట పెద్ద ట్రాన్స్ ఫాఫర్మేషన్ చేశారు" అని హరీష్ రావు విమర్శించారు.

ముఖ్యంగా:

1. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు: నదీ జలాల వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఏపీ నీళ్లను తరలించుకుపోతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆరోపించారు. బిల్లులు చెల్లింపుకు 20% కమిషన్ తీసుకుంటున్న విషయంపై చర్చ జరపాలని కోరారు.
2. హామీల అమలు: ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్) ఉచిత హామీ అంశాన్ని సభలో ప్రస్తావించాలని కోరారు. నిరుద్యోగులకు భృతి & జాబ్ క్యాలెండర్ విడుదలపై చర్చ జరపాలని సూచించారు.
3. ప్రాజెక్టులు & అభివృద్ధి: కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కూలిపోవడం గురించి సభలో చర్చించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు కేటాయించాలని కోరారు.
4. బార్ & వైన్ షాపుల పెరుగుదల: రాష్ట్రంలో బార్, వైన్ షాపులు & బెల్ట్ షాపుల పెరుగుదలపై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. మద్యం అమ్మకాలపై ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

సమగ్రంగా చూస్తే.. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడి వేడిగా కొనసాగనున్నాయి. ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్షాలు లేవనెత్తుతుండగా, అధికార పార్టీ వాటిని తిప్పికొట్టే ప్రయత్నం చేస్తోంది. ప్రధానంగా కాళేశ్వరం, నిరుద్యోగ భృతి, బార్స్ & కమిషన్ల వ్యవహారాలు ఈ సమావేశాల్లో హాట్ టాపిక్ గా మారే అవకాశం ఉంది. ఈనెల 19న బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత మరిన్ని చర్చలు, విమర్శలు, ప్రతిస్పందనలు వెలువడే అవకాశం ఉంది